ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
శనివారం 27 సెప్టెంబరు 2025





వర్షానికి నేలరాలిన పత్తి కాయలు

తాంసిలో భారీ వర్షం.. నేలరాలిన పత్తి కాయలు

తాంసి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. గంటన్నర పాటు ఏకధాటిగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో పంటలకు భారీ నష్టం వాటిల్లింది. వాగులు సైతం పొంగిపొర్లాయి. పనులకు వెళ్లిన రైతులు, రైతు కూలీలు ఉరుముల మెరుపులకు మధ్యలోనే గ్రామాల్లోకి పరుగులు తీశారు. ఈదురు గాలులు సైతం భారీగా వీచాయి. పత్తి పంట చాలా వరకు నేలకొరిగింది. పత్తికాయలు నేలరాలుతున్నాయని రైతులు అంటున్నారు. ప్రస్తుతం పరిస్థితిని చూస్తే పంట చేతికి రావడం కష్టమేనని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాత్నాల ప్రాజెక్టు రెండు గేట్ల ఎత్తివేత

జైనథ్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): జైనథ్ ఉమ్మడి మండలంలోని సాత్నాల, బోరజ్, జైనథ్ పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో సాత్నాల మండలంలోని సాత్నాల ప్రాజెక్టులో భారీగా వరద నీరు చేరడంతో శుక్రవారం వేకువజామున రెండు గేట్లను ఎత్తివేసి వరద నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు గరిష్ఠ సామర్థ్యం 286.50 ఎంఎం కాగా కనిష్ఠ సామర్థ్యం 286.40 ఎంఎంగా ఉంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 1.24 టీఎంసీలు కాగా ప్రాజెక్టులోకి చేరిన వరద నీరు 1.024 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1605 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 2380 క్యూసెక్కులు, స్పిల్‌వే 2380 క్యూసెక్కులుగా ఉండగా 2మి.మీ. వర్షపాతం నమోదయ్యింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు ప్రాజెక్టు ఈఈ విఠల్‌రాథోడ్, డీఈ శ్రీనివాస్ రావు, ఏఈ దీపక్‌లు పరిశీలిస్తున్నారు.

● తలమడుగు మండలం సుంకిడి శివారులో కొత్తగా క్వారీని ఏర్పాటు చేసేది ఇక్కడే..



గుట్టలకు.. టెండర్

» జిల్లాలో కొత్తగా మరో క్వారీకి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం
» రూ.50.75 లక్షలకు దక్కించుకున్న తిరుమల రోడ్డు లైనర్స్ కంపెనీ
» పంటల సాగుపై ప్రభావం అంటూ తీవ్ర ఆందోళన
» రెవెన్యూ, మైనింగ్ అధికారుల తీరుపై ఆగ్రహం

రాష్ట్ర ప్రభుత్వం.. మినరల్ బ్లాక్ యాక్షన్ (ఎంబీఏ)లో భాగంగా జిల్లాలో అడ్డగోలుగా కంకర క్వారీలకు అనుమతులు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న గుట్ట ప్రాంతాలకు టెండర్లను నిర్వహిస్తూ కంకర క్వారీలతో ఆదాయాన్ని రాబడుతోంది. గత ప్రభుత్వ హయాంలో విలువైన భూములను వెంచర్లుగా మార్చి అమ్మేసుకున్నట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టిని సారిస్తుంది.

....సుంకిడి శివారులో విచ్చలవిడిగా క్వారీ తవ్వకాలు

ఆదిలాబాద్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మినరల్ బ్లాక్ యాక్షన్‌లో భాగంగా జిల్లాలోని తలమడుగు మండలం సుంకిడి గ్రామ శివారు ప్రాంతంలో కొత్తగా మరో కంకర క్వారీకి అనుమతులు ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. సుంకిడి శివారు ప్రాంతంలోని 137 సర్వే నెంబర్‌లో గల ఒక హెక్టార్ (రెండున్నర ఎకరాలు) అసైన్డ్ భూమికి టెండర్ నిర్వహించారు. దీంతో జిల్లా కేంద్రానికి చెందిన 'తిరుమల రోడ్‌లైనర్స్ కంపెనీ' దక్కించుకుంది. దీంతో ప్రభుత్వానికి రూ.50.75 లక్షల ఆదాయం వచ్చినట్లు మైనింగ్‌శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అయితే ఇదంతా భాగానే ఉన్నా స్థానిక రైతు ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండానే అధికారులు ఏకపక్షంగా టెండర్లు నిర్వహించడాన్ని స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం టెండర్‌ను వెనక్కి తీసుకోకుంటే ఆందోళన చేపడతామంటూ హెచ్చరిస్తున్నారు.

20ఏళ్ల లీజు ఒప్పందం

తలమడుగు మండలం సుంకిడి గ్రామ శివారు ప్రాంతంలో ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా స్టోన్ క్రషర్స్ ప్లాంట్లు ఉన్నాయి. వీటితోనే స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో కొత్తగా మరో కంకర క్వారీకి ప్రభుత్వం కొత్తగా 20ఏళ్ల పాటు అనుమతులు ఇవ్వడంపై స్థానికులు భగ్గుమంటున్నారు. వాతావరణ కాలుష్యంతో బయటకు వెళ్లే పరిస్థితులు కనిపించడం లేదని వాపోతున్నారు. 20ఏళ్లకు గాను ప్రభుత్వానికి రూ.50.75 లక్షల ఆదాయం సమకూరింది. అంటే ఏడాదికి రూ.రెండున్నర లక్షల చొప్పున 20 ఏళ్ల పాటు క్వారీ తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. దీంతో క్వారీని దక్కించుకున్న తిరుమల రోడ్డు లైనర్స్ కంపెనీ మూడు



● సుంకిడి గ్రామ పరిసర ప్రాంతంలో తవ్వకాలు జరుపుతున్న కంకర క్వారీ

మాసాలలో స్టోన్ క్రషర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ తీర్మాణం లేకుండానే అధికారులు టెండర్లు నిర్వహించి అనుమతులు ఇవ్వడాన్ని స్థానికులు తీవ్రంగా తప్పుబడుతున్నారు.

రాజకీయ ఒత్తిళ్లతో హడావిడి

రాజకీయ ఒత్తిళ్లతో సరైన అనుమతులు, నిబంధనలు పాటించకుండానే అధికారులు హడావిడిగా

(తరువాయి 6వ పేజీలో....)

క్వారీ అనుమతులను రద్దు చేయాలి
: గేల వెంకట్‌యాదవ్, తాజా మాజీ సర్పంచ్, సుంకిడి



స్థానిక రైతుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండానే అధికారులు ఏకపక్షంగా కంకర క్వారీకి టెండర్ నిర్వహించారు. వెంటనే దీని అనుమతులు రద్దు చేయాలి. లేదంటే జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఆందోళన చేపడుతాం. కంకర క్వారీలతో స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే మండల తహసీల్దార్‌కు కంకర క్వారీల పై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ ఆదేశాలతోనే అనుమతులు ఇచ్చాం
: ఆర్.రవీందర్, జిల్లా మైనింగ్ అధికారి

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మినరల్ బ్లాక్ యాక్షన్‌లో భాగంగా సుంకిడి గ్రామ పరిసర ప్రాంతాల్లో కొత్తగా కంకర క్వారీకి అనుమతులు ఇచ్చాం. తిరుమల రోడ్ లైనర్స్ కంపెనీ టెండర్‌ను దక్కించుకుంది. అన్ని రకాల అనుమతులు పరిశీలించిన అనంతరమే టెండర్ ఫైనల్ చేయడం జరిగింది. రైతులు అభ్యంతరం చెబుతున్న విషయం ఇప్పటి వరకు నా దృష్టికి రాలేదు. ఫిర్యాదు చేస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.



ఉట్నూర్‌లో ప్రారంభానికి సిద్ధమైన ఏటీసీ

అందుబాటులోకి రానున్న ఆధునిక టెక్నాలజీ సెంటర్లు

● నేడు ఉట్నూర్‌లో ప్రారంభించనున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కలెక్టర్ రాజర్షి షా

ఉట్నూర్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఆధునిక సాంకేతిక విద్యను అందుబాటులోకి తేవడానికి ప్రయత్నాలు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తొలిసారిగా రాష్ట్రంలో 65 ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్స్) అందుబాటులోకి తెచ్చింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన ఏటీసీలను ప్రారంభించనున్నారు. హైదరాబాద్ కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొన్ని ఏటీసీలకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు జరుగుతుండగా ఆయా నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. అయితే దీనిలో భాగంగా జిల్లాలోని ఉట్నూర్ మండల కేంద్రంలో గల కొమురంభీం ప్రాంగణంలోని ఐటీడీఏ ఆవరణలో రూ.40 కోట్లతో ఏర్పాటు చేసిన ఏటీసీకి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, కలెక్టర్ రాజార్షిషాల ఆధ్వర్యంలో ప్రారంభించనున్నారు. రూ.5కోట్లతో ఏటీసీ భవన నిర్మాణం పూర్తి చేయగా విద్యార్థులకు శిక్షణ సౌకర్యాలు కల్పించడానికి కావాల్సిన పరికరాలు యంత్రాలు తదితర వాటి కోసం రూ.35కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలోని ఆదిలాబాద్, ఉట్నూర్, జన్నారం, మంచిర్యాల, మందమర్రి, శ్రీరాంపూర్‌లలో ఏర్పాటు చేసిన ఏటీసీల నిర్మాణానికి ఒక్కొక్క దానికి రూ.40 కోట్లు వెచ్చించారు. రాష్ట్రంలో 65 ఏటీసీల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ..300 కోట్లు కేటాయించగా.. టాటా టెక్నాలజీ సంస్థ రూ.2400 కోట్లు కేటాయించి ఏటీసీల నిర్మాణంతో తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఆధునిక శిక్షణ అవకాశాలు కల్పించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భావిస్తున్నట్లు ఉందని ఉట్నూర్ ఏటీసీ ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ రొడ్డ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

7వ లో



ఆదిలాబాద్‌లోని బొజ్జావర్ ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గమ్మ

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

● జిల్లాలో 5వ రోజూ దుర్గా ప్రతిమలకు ప్రత్యేక పూజలు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న పీవో ఖుష్బుగుప్తా

గర్భిణులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : ఐటీడీఏ పీవో

ఇంద్రవెల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గర్భిణులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య వివరాలు, అందుతున్న వైద్య సేవలు, తీసుకుంటున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు అర్థమయ్యే విధంగా గోండి కొలాం బాషలో ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి కుడ్మేత మనోహర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, వైద్యులు వసంత్ రావు, పూజిత, హెచ్‌ఈవో నాందేవ్, హెల్త్ సూపర్ వైజర్ పవార్, సురేష్, వైద్య, సిబ్బంది ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు పరిశీలన

బోథ్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాట్నాపూర్ కంటేగాం, నిగిని గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం ఎంపీడీవో రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ దశల వారీగా ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లులు మంజూరు అవుతాయని సూచించారు. ప్రస్తుతం ఇల్లు మంజూరు కాని వారికి రానున్న రోజుల్లో ఇళ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీఈవో అతుల్ కుమార్, గ్రామ కార్యదర్శి మిథున్, రవీందర్, జితేందర్, తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న ఆరోపించారు. శుక్రవారం సీఐటీయూ అనుబంధ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలనే డిమాండ్‌తో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు.

గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

● కలెక్టర్ రాజర్షి షా ● జిల్లాలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు ● నివాళ్లు అర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు



ఆదిలాబాద్‌లో నివాళ్లర్పిస్తున్న కలెక్టర్ రాజర్షి షా, తదితరులు



క్యాంపు కార్యాలయంలో నివాళ్లు అర్పిస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ కు అధికారులతో పాటు ఆయ సంఘాల నేతలు సాదరంగా స్వాగతం పాలికారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని అన్నారు. తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలని కొనియాడారు. మహనీయుల త్యాగాలను స్మరించుకునేలా వారి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. అంతకుముందు బీసీ సంక్షేమ సంఘం, రజక సంఘం నేతలతో పాటు ఆయ పార్టీల నేతలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు సమర్పించారు. కార్యక్రమంలో మాజీమంత్రి జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాజలింగు, బీసీ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ రంగినేని మనీషా, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

● తెలంగాణ వీరనారి ఐలమ్మ : కంది

ఆదిలాబాద్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): తెలంగాణ వీరనారీ చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతి వేడుకలను క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం గలమెత్తిన గొప్ప వీరనారీ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. భూమికోసం భుక్తి కోసం నైజాం సర్కారునే గడగడలాడించిన గొప్పపోరాట యోధురాలు ఐలమ్మను తెలంగాణ ప్రజలు ఎప్పటికి మరిచి పోరన్నారు. ఈ కార్యక్రమంలో భూపెల్లి శ్రీధర్, గిమ్మసంతోష్, డేరాకృష్ణారెడ్డి, అఖిల్, బండారిసతీష్, లోక ప్రవీణ్‌రెడ్డి, నాగన్న, బూర్లశంకరయ్య, తుమ్మల చందు,ఎల్మరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మావల: సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం చట్టం పరిధిలో కోర్టులో న్యాయం కోసం కొట్లాడిన చాకలి ఐలమ్మ గారి సేవలు మరువలేనివని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి ముందు గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆలీమ్, అజీజ్, ముర్తుజా, బషీర్, అఫ్సర్, అఫ్సర్ ఖాన్, ఫాహిమ్, దత్తు, గంగన్న, తదితరులున్నారు.

బోథ్: చాకలి ఐలమ్మ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు జాదవ్ అనిల్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆత్మ చైర్మన్ జి.రాజు యాదవ్ ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. అలాగే, వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని బోథ్‌లో బీజేపీ నాయకులు జయంతిని జరుపుకున్నారు.

తలమడుగు: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు లింగన్న, స్వామి, భూమన్న, చంటి, దేవన్న, గంగన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమేందర్, తదితరులు పాల్గొన్నారు.

జల సంచయ్ జన భాగిదారి విభాగంలో జిల్లాకు ప్రథమ స్థానం.. దేశంలో 4వ స్థానం

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): జల సంచయ్ జన భాగిదారి కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా జాతీయ స్థాయిలో 4వ స్థానం, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది. నీటి సంరక్షణ కోసం చేపట్టిన విశేష కృషికి భారత ప్రభుత్వం రూ.2 కోట్ల నగదు బహుమతి అందజేసింది. జిల్లా అభివృద్ధి చరిత్రలో గర్వకారణమైన ఘట్టంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా నిరంతర కృషి, పట్టుదల, అంకితభావం, అధికారులు, ఉపాధి హామీ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వడం వల్ల ఇది సాధ్యమైందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో భాగంగా జిల్లాలో మొత్తం 98,693 నీటి సంరక్షణ పనులు చేపట్టారు. ప్రతీ పనికి జియో ట్యాగ్ ఫొటోలు అప్‌లోడ్ చేయడం ద్వారా వాటిని జేఎస్‌జేబీ పోర్టల్‌పై నిఖార్సైన రీతిలో చూపించగలిగారు. అంతేగాకుండా జేఎస్‌జేబీ కేంద్ర బృందం జిల్లాలో చేపట్టిన నిర్మాణాలను స్వయంగా పర్యవేక్షించి, చేపట్టిన పనులను ప్రత్యక్షంగా పరిశీలించింది. పని నాణ్యత, సమగ్రత, ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోగా.. జిల్లా జాతీయ స్థాయిలో 4వ స్థానం పొందేలా తీర్మానించింది. ఈ బహుమతితో జిల్లాలో మరిన్ని నీటి మౌలిక సదుపాయాలు నిర్మించేందుకు మార్గం వీలు కానుంది.

అనాథ పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం అనాథ పిల్లలు, కోవిడ్ పీఎం కేర్ ఫర్ చిల్డ్రన్‌లతో కలెక్టర్ రాజర్షిషా సమావేశమయ్యారు. విద్యా, ఆరోగ్యం, వారి సమస్యలు తదితర అంశాలపై పిల్లలతో చర్చించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి, పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. జిల్లాలోని 202 మంది పిల్లలకు ఆరోగ్యశ్రీ, 8 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందించామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. వసతి లేని అనాధ పిల్లల సంరక్షకులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి మూడు నెలలకోసారి పిల్లలతో సమావేశమవుతామని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని చబ్ర, డీడబ్ల్యూవో మిల్కా, డీసీపీవో రాజేంద్రప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

బెల్టుషాపుల్లో మద్యం సీసాల ధ్వంసం

బజార్‌హత్నూర్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేగామ గ్రామంలో బెల్టు షాపులపై శుక్రవారం గ్రామస్థులు, యువకులు దాడి చేసి అక్రమంగా విక్రయిస్తున్న మద్యం సీసాలను ధ్వంసం చేసిన ఘటన బజార్‌హత్నూర్ మండలంలో చోటు చేసుకుంది. ఇటీవల జిల్లా అధికారులకు గ్రామస్థులు, యువకులు మద్యం అమ్మకాలను నిలిపివేయాలని కోరుతూ గ్రామ తీర్మానంతో వినతి పత్రాలు అందించారు. వాటిని బేఖాతారు చేసి అమ్మకాలు యథేచ్ఛగా జరుపుతుండటంతో గ్రామస్థులు ఆగ్రహించారు. యువకులు అందరూ కదిలి దుకాణాలలో తనిఖీ చేశారు. నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను అక్కడే ధ్వంసం చేశారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, మద్యం అమ్మకాలు నిలిపివేయాలని వారు కోరారు. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయాలు జరిపితే ఇలానే మద్యం బాటిళ్ల ధ్వంసం చేస్తామని ఈసందర్భంగా గ్రామస్థులు, యువకులు హెచ్చరిస్తూ ప్రతిజ్ఞ చేశారు.



బజార్‌హత్నూర్ మండలం దేగామాలో మద్యం బాటిళ్లను ధ్వంసం చేస్తున్న గ్రామస్థులు

అన్ని రంగాల్లో ఖానాపూర్ అభివృద్ధికి కృషి

● అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొజ్జు భూమిపూజ

ఉట్నూర్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఖానాపూర్ నియోజక వర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని అందోలి గ్రామంలో రూ.12లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు అందించడానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం సాలెవాడ (కె) లోని హరహర మహదేవ్ మందిరం ప్రహరి నిర్మాణానికి భూమి పూజ చేశారు. వడగల్పూర్(కె) గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఎంకా కాలనీలో రూ.12లక్షలతో మంజూరైన అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు. నాగపూర్ గ్రామంలో నూతన వంటశాల నిర్మాణానికి గాను భూమిపూజ చేశారు. పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ పవర్ర మేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సాలెవాడ(కె) గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఇంద్రవెల్లి: ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని హర్కాపూర్ (ఆందుగూడ) గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.12 లక్షలు నిధులతో చేపడుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.

మారని కాంగ్రెస్ నేతల తీరు

● 'కంది'తో చేతులు కలపలే
● అధిష్ఠానం ఆదేశించిన డోంట్‌కేర్ అంటున్న సీనియర్లు

వివరాలు 7వ పేజీలో...

బరంపూర్‌లో ఇద్దరిపై కేసు నమోదు

● అధిక వడ్డీ వసూళ్లకు ప్పాలడితే కఠిన చర్యలు : ఎస్సై

వివరాలు 6వ పేజీలో...

యాదికి..



తొమ్మిది రోజులు పెద్ద పండుగే..

మా కాలంలో మొదటి రోజు నుంచి సద్దుల బతుకమ్మ వరకు ప్రతీరోజు పండుగలా జరుపుకునే వాళ్లం. అందరం ఒకచోట కలిసి పూలను పేర్చి, శక్తిని పూజించే ప్రక్రియనే బతుకమ్మ. మహిళలంతా కలిసి చప్పట్లు కొట్టుకుంటూ బతుకమ్మల చుట్టు తిరుగుతూ.. పాటలు పాడుతూ ఆడేవాళ్లం. చెరువు వద్దకు వెళ్లి బతుకమ్మ ఆటలు ఆడి నిమజ్జనం చేసి సద్దులను తినడం సంతోషంగా అనిపించేది.

- దుక్రె పారుబాయి, దరంపూరి, ఇచ్చోడ మండలం



నిద్రాహారాలు గుర్తుండేవి కావు

మా బాల్యంలో బతుకమ్మ పండుగ వచ్చిందంటే నిద్రాహారాలు కూడా మర్చిపోయేవాళ్లం. అప్పటివరకు ఉన్న బాధలన్నీ మరిచిపోయి ప్రతి రోజు ఎంతో సంతోషంగా గడిపేవాళ్లం. మా బామ్మలు పాడే పాటలు, గద్దెల వద్ద మొక్కులు మొక్కుకున్న వారు వేసే వేషాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా గడిచేది. ఎన్నటికీ మరిచిపోని జ్ఞాపకాలను ఇచ్చిన బతుకమ్మ పండుగ అందరికీ అంతే సంతోషాన్ని పంచాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

- కె.పద్మ, గృహిణి, ఆదిలాబాద్



ఆ రోజుల్లో బతుకమ్మ సందడే వేరు...

మా చిన్నతనంలో బతుకమ్మ పండుగ వచ్చిందంటే సందడిగా ఉండేది. చుట్టుపక్కల మహిళలంతా ఒకచోట గద్దెలు ఏర్పాటు చేసి వేడుకలను సంబరంగా జరుపుకునే వాళ్లం. మా సమయంలో పెద్దలు పాడిన బతుకమ్మ పాటలు ఎప్పుడు గుర్తుకు వచ్చినా... మనసు సంతోషంతో ఊగుతుంది. డీజే చప్పుళ్లు లేకపోయినా అప్పటి పాటల్లో ఉన్న మాధుర్యమే వేరు. చుట్టాలు, స్నేహితులతో బతుకమ్మ జరుపుకోవడం మరిచిపోలేని అనుభూతి.

- దేరా పద్మావతి, బోరిగాం, ఇచ్చోడ మండలం



ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : ఎమ్మెల్యే

బోథ్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. రిజర్వేషన్లు ఏవి వచ్చినా.. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీలు తుల శ్రీనివాస్, నేరడిగొండ మాజీ ఎంపీపీ సదర్ లాల్, మండల పార్టీ కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు రమణ గౌడ్, ఎలుక రాజు, తదితరులు ఉన్నారు.

స్వస్త్ ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

బజార్ హత్నూర్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారి-స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యులు డాక్టర్ బీంరావు ఆధ్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కాగా ఈ వైద్య శిబిరంలో ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు చెందిన జనరల్ సర్జన్ హరిప్రసాద్, చర్మవ్యాధి వైద్యులు రవి ప్రసాద్, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ అహ్మద్‌లు హాజరై గ్రామీణులకు వైద్య పరీక్షలు జరిపి తగు సూచనలు చేశారు.

బోథ్: మండలంలోని బాబేర తాండ గ్రామంలో శుక్రవారం డాక్టర్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రభుత్వపరంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు వ్యాధుల బారిన పడ్డ వారికి మందులు ఇవ్వడం జరిగింది.

15వ రోజుకు నిరవధిక సమ్మె

ఉట్నూర్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ముందు సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంక్షేమ శాఖ దినసరి ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 15వ రోజుకు చేరింది. కార్యక్రమంలో మాణిక్‌రావు, బింగి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామరావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ

నేరడిగొండ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొందిడి గ్రామంలో శుక్రవారం లంబాడా కుల గురువు సంత్ శ్రీరామారావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆడే గజేందర్ దంపతులు సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఖానాపూర్ అభివృద్ధికి నిధుల మంజూరు అభినందనీయం

ఖానాపూర్, సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): ఖానాపూర్ పట్టణ అభివృద్ధి కోసం రూ.15కోట్లు మంజూరు చేయడం అభినందనీయమని కాంగ్రెస్‌పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యంలు అన్నారు. సీడీఎంఏ ద్వారా ప్రభుత్వం ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో శుక్రవారం ఖానాపూర్‌లోని తెలంగాణ తల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల, పట్టణశాఖల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, కాంగ్రె స్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్యకు ప్రణాళికల రూపకల్పన

● ఇచ్చోడలో డీఐఈవో జాదవ్ గణేష్‌కుమార్ ● ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల చర్చ

ఇచ్చోడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రతీ విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందించేలా ప్రణాళికలు రూపొందించుకోవడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని డీఐఈవో జాదవ్ గణేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) చర్చలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సమావేశంలో తల్లిదండ్రులు అధ్యాపకులతో ప్రత్యక్షంగా మాట్లాడి పిల్లల విద్యా ప్రగతి తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై అధ్యాపకులు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు ప్రభాకర్, సోమేశ్వర్, పోషకులు, తదితరులున్నారు.

తాంసి: ఇంటర్మీడియట్ విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తాంసి కళాశాల ఏజీఎంసి విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం తాంసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు రానున్న రోజుల్లో చేపట్టబోయే సూచనలను వివరించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సంతోష్, సుదర్శన్, శ్రీనివాస్, మల్లేష్, దేవేందర్, శశి కుమార్, కార్తీక్, దేవిక, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన వసతులు ఉన్నాయని విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు వసతులు కల్పించడం జరిగిందని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దుర్గం నాందేవ్ పేర్కొన్నారు. శుక్రవారం జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య



తాంసిలో మాట్లాడుతున్న ఏజీఎంసీ విజయభాస్కర్

ఆదేశానుసారంగా పోషకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల. ద్వారా విద్య బోధన కొనసాగుతుందన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మారుతి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా తల్లిదండ్రుల, అధ్యాపక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. సామాజిక కార్యకర్త రాథోడ్ అనిల్, మాజీ ఎంపీపీ కనక తుకారం, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ అన్నారు. శుక్రవారం మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ కమీషనర్ ఆదేశానుసారం శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల తలమడుగులో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.

గుట్టలకు.. టెండర్

(5వ పేజీ తరువాయి...)

సుంకిడి క్వారీకి టెండర్‌ను నిర్వహించారన్న ఆరోపణలు వస్తున్నాయి. లీజుకు కేటాయించిన క్వారీ ప్రదేశంలో ప్రస్తు తం దట్టమైన అటవీ ప్రాంతం కనిపిస్తుంది. క్వారీ తవ్వకాలతో పచ్చదనం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. అసలు నిబంధనల ప్రకారం కేటాయించిన క్వారీ కి చుట్టుపక్కల ఉన్న రైతుల నుంచి నోఅబ్జక్షన్ సర్టిఫికేట్ తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టించుకోకుండా హడావిడిగా టెండర్ నిర్వహించి అనుమతులు ఇవ్వడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నట్లు తెలుస్తుంది. సుంకిడి పరిసర ప్రాంతాల్లో కొత్తగా కంకర క్వారీలకు అనుమతులు ఇచ్చే అవకాశం లేకున్న సంబంధిత మం డల తహసీల్దార్ లీజుదారునితో కుమ్మకై హడావిడిగా ఎన్ఓసీ జారీ చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పంటలను కమ్మేస్తున్న దుమ్ము

క్వారీల పేలుళ్ల నుంచి వెలువడే దుమ్ముధూలి పంటలను కప్పేయడంతో ఎదుగుదల నిలిచి పోయి దిగుబడులు రావడం లేదని రైతులు వాపోతున్నారు. క్వారీల కారణంగా పంటల సాగుకు ఇబ్బందులు తలెత్తుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ నిర్మించిన రోడ్లపై 10 టన్నులకు పైగా భారీ వాహనాల రాకపోకలకు అవకాశం ఉండదు. కానీ భారీ వాహనాల రాకపోకలతో రోడ్లన్ని ధ్వంసమై గుంతలమయంగా మారుతున్నాయి. సుంకిడి పరసర ప్రాంతాల్లో ఉన్న కంకర క్వారీల్లో తరుచూ పేలుళ్లతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పేలుళ్ల సమయంలో కిలోమీటర్ మేర రాళ్లు ఎగిసిపడి పంట పొలాల్లో పడుతున్నాయి. దీనిపై ఇప్పటికే మండల తహసీల్దార్‌కు స్థానికులు ఫిర్యాదు చేసినా.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. పంటల ఎదుగుదల లేక తీవ్రంగా నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం, క్వారీ లీజుదారులు నష్ట పరిహారం కూడా చెల్లించడం లేదు. ఇలాంటి పరిస్థితులతో సుంకిడి గ్రామ పరిసర ప్రాంతాలు దుమ్ముధూలితో అధ్వానంగా మారిపోతున్నాయి.

కాంగ్రెస్ శ్రేణులతో కంది జూమ్ మీటింగ్

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఓట్ చోర్ గద్దీ చోడ్‌ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్న ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాలతో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం తన క్యాంపు యాల్లోయం నుంచి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇదే అంశంపై జూమ్ మీటింగ్‌నిర్వహించారు. ఓట్ల చోరీ కేవలం బీహార్‌లో మాత్రమే కాకుండా ఉత్తర ప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో కూడా జరిగిందని పార్లరీయింబర్స్‌మెంట్ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్న మాటలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి బీజేపీ విధానాలను ఎండగట్టాలని కంది శ్రీనివాస రెడ్డి శ్రేణులకు సూచించారు.

● **వయోవృద్ధులకు సమస్యల పరిష్కారానికి కృషి**

ఆదిలాబాద్ టౌన్: వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అండగా ఉంటానని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ వయోవృద్ధుల సమాఖ్య యాల్లోయంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి, వయోవృద్ధుల సమాఖ్య నాయకులు దేవిదాస్ దేశ్ పాండె,రామ్ కులకర్ణి, సత్యనారాయణ, గంగాధర్ పాల్గొన్నారు.

దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దారు

మావల, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): దేశంలో ఆర్థిక సంస్కరణలు రూపొందించి ప్రపంచ స్థాయిలో భారత్‌ను బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజ్ మహ్మద్, గంగా రెడ్డి, టేకం మొకాషి, వాదసం జగన్, కె.మేఘరాజ్ , అలిమ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అడవిపంది దాడి : ఒకరికి తీవ్ర గాయాలు

బోథ్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): బోథ్ మండలంలోని కౌటాభి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం పాండు అనే రైతుపై అడవి పంది దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. తన చేనులో పత్తి పంటను పరిశీలించేందుకు వెళ్లిన ఆయనపై పంది ఆకస్మికంగా దాడి చేయడంతో చేతికి వీపు భాగంలో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను బోథ్ సివిల్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు పంపించడం జరిగింది.

బరంపూర్‌లో ఇద్దరిపై కేసు నమోదు

తలమడుగు, సెప్టెంబబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బరంపూర్ గ్రామంలో తమ్మల వారి ప్రవీణ్ మరియు చింతపండు నరసింహులు అమాయక ప్రజల ఎంప్టీ చెక్స్ మరియు పట్టా పాస్ బుక్కులు పెట్టుకొని వారికి డబ్బులు ఇచ్చి అధిక వడ్డీని వసూలు చేస్తునరని సమాచారం మేరకు తనిఖీ చేసి ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాధిక తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ అమాయక రైతులను ప్రజలను. మోసం చేసి వారికి అప్పులు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

గర్భవతులు సమతుల ఆహారం తీసుకోవాలి

సిరికొండ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలం వాయిపేట్ సెక్టార్ పరిధిలోని పోచంపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సూపర్వైజర్ విమల ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ విమల మాట్లాడుతూ పోషణ మాసోత్సవాల వల్ల తల్లులు తమ ఆహార అలవాట్లను మార్చుకుని ఆరోగ్యకరమైన బిడ్డలకు జన్మనిస్తున్నారని తెలిపారు. గర్భవతులు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డలు పౌష్టికంగా పెరుగుతారని వివరించారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కలెక్టర్

నిర్మల్ జిల్లాకు అవార్డుల పంట

- కలెక్టర్, అధికారుల సమన్వయంతో జాతీయ స్థాయి గుర్తింపు
- గతంలోనే అనేక అవార్డులు
- తాజాగా జల్ సంచాయ్.. జల్ భగీరథ అవార్డులు

నిర్మల్,సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులతో పతాకస్థాయిలో నిలుస్తోంది. జిల్లా ప్రభుత్వశాఖల్లో ఉత్తమ పనితీరుతో గొప్ప పేరు సంపాదిస్తూ, ఎన్నో అవార్డులు, రివార్డులు సొంత చేసుకుంటుంది. కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారుల కార్యదీక్షనే కారణంగా ముఖ్యంగా ఏడాదికాలంలో మూడురంగాల్లో జాతీయస్థాయిలో అవార్డులు లభించాయి. జల్ సంచాయ్ - జన భాగిధారి, పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలు, బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు జిల్లాకు దక్కడం గర్వించదగ్గ విషయం.

జల్ సంచాయ్-జన భాగిధారిలో ఉత్తమ స్థానంలో నిర్మల్

భూగర్భ జలాల సంరక్షణలో భాగంగా చేపట్టిన జల్ సంచాయ్ - జన భాగిధారి కార్యక్రమంలో భాగంగా తీసుకున్న చర్యలకు గాను నిర్మల్ జిల్లా దేశవ్యాప్తంగా అపారఖ్యాతి గడించింది. వర్షపు నీటి సంరక్షణ, మెరుగైన ప్రజల భాగస్వామ్యంలో భాగంగా నిర్దేశించిన అన్ని పనులు పకడ్బందీగా పూర్తి చేసినందుకు గాను కేటగిరి- 2లో జిల్లాకు జాతీయ స్థాయిలోనే రెండోర్యాంకు సాధించి, రూ.కోటి నగదు బహుమతి సొంతం చేసుకుంది. కార్యక్రమంలో ప్రతిపాదించిన నాటి నుంచి అధికారులు ప్రజల భాగస్వామ్యంతో పని చేశారు.

పెంబి, ఆస్పిరేషన్ బ్లాక్ విజయవంతో పెరిగిన జిల్లా ఖ్యాతి

ఇటీవల నీటి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా పెంబి బ్లాకు జాతీయ స్థాయిలోనే నాలుగోస్థానంలో నిలిచినందుకు కాంస్య పతకం లభించింది. దీంతో జిల్లా పేరు మరొక్కసారి దేశవ్యాప్తంగా ఖ్యాతిని గడిచింది. నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోనే అత్యంత వెనుకబడిన 500 మండలాలను ఎంపిక చేసింది. జిల్లాలోని పెంబి బ్లాకు ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమంలో ఒక బ్లాకుగా ఎంపికైంది. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా 3నెలలపాటు అభివృద్ధి కార్యక్రమాలు యజ్ఞంలా నిర్వహించారు. కార్యక్రమంలో చేపట్టిన కృషికి, జాతీయస్థాయిలోనే మెరుగైన ఫలితాలను సాధించి నాల్గో స్థానంలో నిలిచింది. ఇందుకు కాంస్య పతకం లభించింది.

ఉత్తమ పర్యాటక ప్రాంతంగా నిలిచిన నిర్మల్

ఉత్తమ హస్తకళల విభాగంలో బెస్ట్ టూరిజం విలేజ్‌గా నిర్మల్ జిల్లా నిలిచింది. 27 సెప్టెంబరు 2024న ప్రపంచ పర్యాటన దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో పర్యాటక రంగానికి సంబంధించి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కొయ్య బొమ్మల పునరుజ్జీవనానికి, హస్తకళలు కాపాడేందుకు అధికారులు చేపట్టిన చర్యలకు గాను బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు లభించింది.

అవార్డులు జిల్లాకు గర్వకారణం: కలెక్టర్ అభిలాష

ఏడాదికాలంలోనే జిల్లాలోని వివిధ శాఖల్లో చేపట్టిన పనులకు మూడు రంగాల్లో జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డులు లభించాయి. ఇది జిల్లా అధికారుల కృషి, నిబద్ధతకు నిదర్శనం. విజయాలు సాధించేలా ప్రోత్సహించిన జిల్లా పూర్వ ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రస్తుత జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు ధన్యవాదాలు. వీరి ప్రోత్సాహం మరువలేనిది. ప్రజలు, అధికారులందిరికీ ధన్యవాదాలు.



నివాళులర్పిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్

చాకలి ఐలమ్మ పోరాటం మరువలేనిది

● జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్‌కైన్‌గేట్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సట్ల నర్సయ్య రజక సంఘం అధ్యక్షులు, శంకర్, సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సదర్మాట్ గేట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ఖానాపూర్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): వరద ఉధృతికి బుధవారం రాత్రి విరిగిపోయిన సదర్మాట్ గేట్లను శుక్రవారం రాత్రి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనకట్ట అధికారులతో అక్కడి నుంచే ఫోన్‌లో మాట్లాడారు. గేట్లు విరిగిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే తక్షణమే వాటిని మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంటకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, పట్టణాధ్యక్షులు నిమ్మల రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, జిల్లా నాయకులు ఉన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కృషి చేస్తా: ఎమ్మెల్యే

మామడ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కృషి చేస్తానని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. పొన్కల్ గ్రామంలోని నాగదేవత ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, బాపురెడ్డి, మేడిసెమ్మె రాజు, పప్పిసేట్, నవీన్, చిన్నారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి) : పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో అనారోగ్యంతో ఉండి ఆసుపత్రిలో చికిత్స పొందిన 107మంది లబ్ధిదారులకు రూ.40,76,000 సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం జిల్లాకేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

నీట్‌లో నర్సాపూర్(జి) విద్యార్థిని ప్రతిభ

నర్సాపూర్(జి), సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూరుగుపల్లి(కే) గ్రామానికి చెందిన విద్యార్థిని సూర్యవంశీ వైష్ణవి మండలానికి గర్వకారణంగా నిలిచింది. వైష్ణవి నీట్‌యూజీ -2025 పరీక్షలో 441 మార్కులు సాధించడమే కాకుండా తన మొదటి ప్రయత్నంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ప్రతిష్టాత్మకమైన ఎంబీబీఎస్ సీటును కూడా దక్కించుకుంది.

జిల్లాకు వచ్చిన బతుకమ్మ చీరలు

నిర్మల్ రూరల్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జిల్లాకు బతుకమ్మ చీరలను పంపినట్లు ఏపీడీ చరణ్ దాస్ తెలిపారు. వీటన్నింటినీ పట్టణంలోని బైల్ బజార్ గోదాంలో భద్రపరిచినట్లు తెలిపారు. వీటిని త్వరలో పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం ఫైనాన్స్ గంగన్న, ఏపీఎం అరుణ పాల్గొన్నారు.

బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణ

న్మిల్ రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : టీజీవోస్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో మహిళా అధికారులతో బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరించినట్లు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజీరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాత్రిక రమేష్, అసోసియేట్ అధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, ఈసీ మెంబర్ కరుణ శ్రీ, కార్యవర్గ సభ్యులు, మహిళా అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకోవాలి

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరుద్యోగ యువకులు ప్రైవేట్, గవర్నమెంట్ ఉద్యోగాల్లో మంచి అవకాశాలు రావాలంటే ఎంప్లాయిమెంట్ కార్డు తప్పనిసరి అని జిల్లా ఉపాధి కల్పన అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందిస్తాం'

భైంసా, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని దివ్యాంగులకు తమ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కృత్రిమ అవయవాలను అందిస్తామని దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ వెల్లడించారు. శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భైంసాలోని పీఆర్‌టీయూ భవన్‌లో కృత్రిమ అవయవాలు అవసరమైసన వికలాంగుల నుంచి పాదాల కొలతల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డివిజన్ పరిధిలో 20 మంది వికలాంగులకు సంబంధించి కృత్రిమ పాద అవయవం కోసం గాను కొలతలు సేకరించినట్లుగా వెల్లడించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ భైంసా సీడీపీవో రాజశ్రీ, మోటివేటర్ కృష్ణ, ప్రతినిధి వెంకటేష్, దివ్యాంగుల ప్రత్యేక ఉపాధ్యాయులు నరేష్, గణపతిలతో ఫౌండేషన్ అసిస్‌మెంట్ ప్రతినిధి శ్యాంరావ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలేటి చిత్రపటానికి క్షీరాభిషేకం

నిర్మల్‌టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణం 14వ వార్డు సోఫీనగర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నిర్మల్ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని పొన్నం రాహుల్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పొన్నం నారాయణ గౌడ్, సింగం, సంతు, రవి, శ్రీకాంత్, రానా, తదితరులు ఉన్నారు.

నిత్యాన్నదానం అభినందనీయం: సీఐ

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బెస్తవార్‌పేట్ శ్రీగుట్ట వెంకటేశ్వర దుర్గామాత మండపం వద్ద ప్రతీరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం అభినందనీయమని పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం దుర్గాదేవి దర్శించిన సీఐ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, భవాని భక్తులు సీఐని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు తోట రమేష్, ప్రధాన కార్యదర్శి గుమ్ముల అశోక్, కోశాధికారి తోట రవి, బోడ శ్రీనివాస్, తోట రమేష్, రాజేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తానూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భోసి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోపాల్ తల్లి ఇటీవల మృతిచెందగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఆయనవెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, నాయకులున్నారు.

సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శాస్త్రినగర్‌కు చెందిన శివరామకృష్ణ సోని దంపతుల కుమార్తె పుట్టినరోజును పురస్కరించుకొని సత్యసాయి బాబా నిత్యాన్నదాన సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం చేశారు. కార్యక్రమంలో లక్కడి జగన్మోహన్‌రెడ్డి, అన్నదాన ట్రస్ట్ నిర్వాహకులు భీమ్ సేన, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోసం ప్రజావాణిని ఆశ్రయించిన యువకులు

సారంగాపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సారంగాపూర్ మండలానికి చెందిన శ్రావణ్, శ్రీధర్, తిమ్మారెడ్డి హైదరాబాద్ పట్టణంలో కన్సల్టెన్సీ చేతిలో మోసపోవడంతో శుక్రవారం న్యాయం చేయాలని సీఎం ప్రజావాణి ఆశ్రయించినట్లు తెలిపారు. దీనిపై సీఎం ప్రజావాణి ప్రత్యేక పోలీసు అధికారి (డీఎస్పీ) ఉమేందర్‌ను కలిసి కేసు నమోదు చేయాలని కోరారు. దీంతో హైదరాబాద్‌లోని నాగోల్ పోలీసులకు, హోంశాఖకౌంటర్ ద్వారా సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఆరు దుకాణాలలో చోరీ

భైంసా, సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): భైంసాలో గురువారం అర్ధరాత్రి ఐదు వస్త్రదుకాణాలు, ఫుట్‌వేర్ దుకాణం చోరీ జరిగింది. స్థానిక పోస్టాఫీస్ రోడ్డు మార్గంలో దుకాణ సముదాయంలోని పక్కపక్కనేగల నాలుగు వస్త్ర దుకాణాల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. వస్త్ర దుకాణాలోని విలువైన చీరలు, డ్రెస్సులను ఆయా షాపులలోని బ్యాగ్‌లలో నింపుకొని ఉడాయించాడు. ఓ దుకాణంలో ఉన్న సీసీ ఫుటేజీ పరిశీలించగా ఒక్కడే ఈ దొంగతనాలన్నీ చేసినట్లుగా తెలుస్తోంది. బాధిత దుకాణాల యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ పోలీసు అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఎం. కవిత (డీఎస్పీ)



చట్టు భవాని (డీఎస్పీ)



సాయిచరణ్ (డీఎస్పీ)



సిహెచ్ ఆధికేషిరెడ్డి (డీఎస్పీ)



ఎల్. శ్రీకాంత్ (డీఎస్పీ)



గౌరోల నిఖిల (డీఎస్పీ)



బండి అమరేందర్ (డీఎస్పీ)

శ్రమ చెక్కిన శిల్పాలు.. ట్రిపుల్ఐటీ రత్నాలు

» బాసర ఆర్జీయూకేటీ పూర్వ విద్యార్థుల ప్రతిభ

» గ్రూప్-1 ఫలితాల్లో ఉన్నతస్థాయిలో ఉద్యోగాలు



స్వామి (డీఎస్పీ)



శ్రీరామ్‌కుమార్ ఎక్సైజ్ సూపరింటెండెంట్



సురేష్ ఎంపీడీవో



వి. రాజశేఖర్‌రెడ్డి సీటీవో

బాసర,సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): కష్టానికి ఫలితం దక్కుతుంది అనడానికి నిదర్శనం. గ్రూప్-1 ఫలితాల్లో రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్‌జీయూకేటీ) బాసర పూర్వవిద్యార్థులు అద్భుత విజయం సాధించారు. అనేకమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలను కైవసం చేసుకున్నారు. సామాన్య కుటుంబాల వీరు కష్టపడి అత్యంత ప్రతిభ చాటుతున్నారు. యూనివర్సిటీ ఏర్పాటైన 2008 నుంచి ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదివి ఉన్నతస్థాయిలో స్థిరపడ్డారు. మరోసారి గ్రూప్-1 ఫలితాల్లో సత్తా చాటారు. వీరికి ఆర్‌జీయూకేటీ అధ్యాపకులు అభినందిస్తున్నారు. ఈ విజయాలు ఆర్జీయూకేటీ బాసర కృషికి ప్రతీకని ఉపకులపతి ప్రొ. ఏ. గోవర్ధన్ పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థిలోని ప్రతిభను వెలికితేసే వేదికగా ట్రిపుల్ఐటీ నిలుస్తోందని ఓఎ ప్రొ.ఇ.మురళీ దర్శన్ పేర్కొన్నారు.

యాదిలో..

బతుకమ్మ వచ్చిందంటే తొమ్మిది రోజులు ఆడేవాళ్లం



● పెంబి లక్ష్మీ సారంగాపూర్

బతుకమ్మ వచ్చిందంటే తొమ్మిది రోజుల పాటు ఆడే వాళ్లం ప్రతి రోజు బంతి పువ్వులను సేకరించి బతుకమ్మ గుంతను తవ్వి గుంతను పూలతో అలంకరించి సాయంత్రం వేళ లో బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యాలు చేస్తుండే వాళ్లం. చివరి రోజు పూల మొక్కల నుంచి పూలు తీసుకొచ్చి బతుకమ్మను తయారు చేసి నిమజ్జనం చేసేవాళ్లం. దీంతో వాడల్లో పండుగ వాతావరణం కనిపించేది.

నాడు బతుకమ్మ ఎంతో సంబరంగా ఆడే వాళ్లం



● కూచన్‌పెల్లి నర్సవ్వ, దస్తురాబాద్

నాటి కాలంలో మేము బతుకమ్మను ఎంతో సంబరంగా ఆడేవాళ్లం. ఒక్కొక్క పాట రెండు మూడు రోజులు పాడే వాళ్లం. చేనులకు పోయి గునుగు, తంగేడు పూలను తీసుకువచ్చి ఉపవాస దీక్ష బూని బతుకమ్మను తయారు చేసేవాళ్లం. ఊరంతా ఒక్క దగ్గర కలిసి బతుకమ్మ దేవిని కొలుస్తూ కోలాటాలు, పాటలు పాడేవాళ్లం. ఇప్పటికీ నేను బతుకమ్మ ఆడేటప్పుడు చూసి సంబరపడిపోతాను. ఒకటి రెండు చిన్న పాటలు పాడుతూ బతుకమ్మ ఆడుతాను.

ఆత్మీయ బంధాలను కలిపే పూల పండుగ



● జంగం రుక్మవ్వ (గృహిణి ఎడ్‌బిడ్)

బతుకమ్మ అంటేనే ఆత్మీయ బంధాలను కలిపే పూల పండుగ. మా అమ్మ గారిది ముధోల్ మండలంలోని రాంటెక్ గ్రామం. చిన్నప్పుడు బతుకమ్మ పండుగను ఊరి మధ్యలో బతుకమ్మ నిలబెట్టి ఆటలతో పాటలతో కోలాటాలతో చెమ్మ చెక్క, కూరమ్మ కూర ఆటలతో ఆడపడుచులంతా చేరి సంతోషంగా బతుకమ్మని ఆడేవాళ్లం. బతుకమ్మను నెత్తిన పెట్టుకుని కోలాటాలు వేసుకుంటూ ఊరి చివరి వాగులోకి వెళ్లేవాళ్లం.



మారని కాంగ్రెస్ నేతల తీరు

- 'కంది'తో చేతులు కలపలే!
- అధిష్ఠానం ఆదేశించినా డోంట్‌కేర్ అంటున్న సీనియర్‌లు
- ఇక ఎవరిదారి వారిదే అంటున్న క్యాడర్



ఇటీవల టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన సీనియర్ నేతలు

ఆదిలాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసిన సీనియర్ నేతలు గండ్రత్ సుజాత, సాజిద్‌ఖాన్, సంజీవ్‌రెడ్డిలపై సస్పెన్షన్ వేటు వేసి ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎత్తివేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ ముగ్గురు నేతలు తిరిగి కాంగ్రెస్ పార్టీలోనే ప్రస్తుతం కొనసాగుతున్నారు. సుమారుగా రెండేళ్ల తర్వాత పార్టీ సస్పెన్షన్ ఎత్తి వేయడంతో పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ నేతలు, జిల్లా కలెక్టర్, ఎస్పీలను మర్యాద పూర్వకంగా కలుస్తూ వస్తున్న ముగ్గురు సీనియర్ నేతలు ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డిని ఇప్పటి వరకు కలువకపోవడంపై రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. నియోజక వర్గాల్లో ఇన్‌చార్జీల నిర్ణయమే ఫైనల్ అంటూ ప్రభుత్వం, పార్టీ అధిష్ఠానం పదేపదే చెబుతు వస్తున్న ఆదిలాబాద్ నియోజక వర్గంలో మాత్రం భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. నియోజక వర్గ ఇన్‌చార్జీతో కలిసి పనిచేయాల్సి ఉంటుందని ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా ఉండాలని ముందే పార్టీ పెద్దలు చెప్పిన పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదంటున్నారు. సీనియర్ నేతలు మాత్రం డోంట్‌కేర్ అన్నట్లుగానే కనిపిస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. సీనియర్ నేతలను కలుపుకొని పోయేందుకు కంది శ్రీనివాస్‌రెడ్డి ఆహ్వానం పలికిన ఆయనతో చేతులు కలిపేందుకు సీనియర్లు మాత్రం ఆసక్తి చూపినట్లు కనిపించడం లేదని తెలుస్తుంది. వారం రోజుల క్రితం తలమడుగు మాజీ జడ్పీటీసీ గోకగణేష్‌రెడ్డి మధ్య వర్తిత్వం వహించి కందితో సీనియర్ నేతలను కలిపేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. అయిన చివరికి ఫలితం లేకుండానే పోయింది. కొన్ని రోజుల పాటు సంజీవ్‌రెడ్డి స్థానికంగా లేడంటూ వాయిదా వేస్తూ వచ్చిన నేతలు ఆ తర్వాత అమావాస్య పేరుతో కలిసేందుకు ఆలస్యం చేశారు. చివరికి కంది శ్రీనివాస్‌రెడ్డిని కలిసేదే లేదంటూ స్పష్టం కావడంతో ఇక ఎవరి దారివారిదే అంటున్నారు. రానున్న రోజుల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్‌లో వర్గపోరు తప్పదంటున్నారు. ఇలాంటి పరిస్థితులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉందంటున్నారు. నేతలు మొండి పట్టుకు పోతే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం లేక పోలేదంటున్నారు.

విద్యుత్ అంతరాయాన్ని గుర్తించేందుకు సరికొత్త టెక్నాలజీ

- లైన్ ఫాల్ట్ ఇండికేటర్లు బిగింపు
- అరగంట లోపు విద్యుత్ పునరుద్ధరణ



నక్కల వాడ సమీపంలో లైన్ ఫాల్ట్ ఇండికేటర్‌ను బిగిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

బోథ్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే విద్యుత్ శాఖ అధికారులు గతంలో విద్యుత్ అంతరాయానికి గల కారణాలను తెలుసుకునేందుకు కిలోమీటర్ల వరకు కాలినడకన వెళ్లి చూసేవారు అయితే పెరిగిన టెక్నాలజీని వినియోగించుకుంటున్నారు. అందులో భాగంగానే లైన్ ఫాల్ట్ ఇండికేటర్లను బిగిస్తున్నారు. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే అరగంటలోపు విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టే ఆస్కారం ఉంది.

● పైలట్ ప్రాజెక్టుగా ఒక లైన్‌కు అమలు: శ్రావణ్ ఏఈ



ప్రభుత్వం విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతుండగా లైన్ ఫాల్ట్ వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే పొరపాటు ఎక్కడ జరిగిందనే విషయం తెలుసుకునేందుకు సరికొత్త టెక్నాలజీని వాడుతున్నాం. అందులో భాగంగానే పైలట్ ప్రాజెక్టుగా 24 కిలోమీటర్ల దూరం ఉన్న మరలపల్లి విద్యుత్ సరఫరా లైన్‌కు మూడు చోట్ల బిగించాం. ఈ లైన్ పైన నక్కల వాడ కంటేగా మరల పెల్లి గ్రామాల దగ్గర లైన్ ఫాల్ట్ ఇండికేటర్‌ను బిగించాం. భవిష్యత్తులో ధనూర్ రూట్‌లో బిగించేందుకు చర్యలు చేపడతాం

● శ్రమ తగ్గింది : లైన్మెన్ గోపి



ఇండికేటర్లను గత మూడు రోజుల క్రితం బిగించడం జరిగిందని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఇవ్వడంతో మూడు గ్రామాల సమీపంలో వీటిని ఏర్పాటు చేశాము. అయితే దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు ఇండికేటర్ వద్ద పరిశీలిస్తే లైన్ ఫాల్ట్ ఎక్కడ ఉందో తెలిసిపోతుంది. ప్రాంతాలకు లైన్ వేసి ఉండడం వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే కష్టపడి విద్యుత్ తీగలను పరిశీలించే వారం. ఇండికేటర్లు ఏర్పడుతూ కొంత కష్టం తగ్గుతుంది.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుదర్శన్



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానిస్తున్న దృశ్యం



భైంసాలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలి

● ప్రిన్సిపాల్ సుదర్శన్

దిలావర్‌పూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తులకు తల్లిదండ్రులు, అధ్యాపకుల భాగస్వామ్యం చాలా కీలకమని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ అన్నారు. శుక్రవారం కళాశాలలో పోషకులు - అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. తరచుగా మీరు మేము సమావేశం అయితే పిల్లల భవిష్యత్‌కు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించవచ్చన్నారు. పిల్లల్లో దాడి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇళ్లు, కళాశాల సమన్వయం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కళాశాల వైస్ చైర్మన్ ఎస్. కవిత, పోషకులు పాల్గొన్నారు.

నిర్మల్ ప్రభుత్వ కళాశాలలో

నిర్మల్ టౌన్: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల శాంతినగర్‌లో పోషకులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని డైరెక్టర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. తుకారాం మాట్లాడుతూ పిల్లలను ప్రతిరోజు కళాశాలకు హాజరయ్యేలా, ఇంటి వద్ద చదివే విధంగా చూడాలని కోరారు. ఏజీఎంసీ కన్వీనర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కళాశాలలోని వసతులు, అధ్యాపకుల అర్హతలు, సమయసారిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నవీన్ కుమార్, అధ్యాపకులు సత్యపాల్ రెడ్డి, ఓం ప్రకాష్, అంజుమ్ ఫర్హానా, గీతాదేవి, షబానా బేగం, ముషాసిర్ సాజిద్, శంకర్, నుస్రత్ ఫాతిమా, గంగరాజు, నాగరాజు, రాజేందర్, రంజిత్ రెడ్డి, నందిని, కృష్ణ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భైంసా జూనియర్ కళాశాలలో..

భైంసా: విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్ది వారి ఉన్నతికి, ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివరంజని పిలుపునిచ్చారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన పేరెంట్స్, అధ్యాపకుల సమావేశంలో మాట్లాడారు. తల్లితండ్రుల బాధ్యతాయుత భాగస్వామ్యంతోనే విద్యార్థులను అగ్రగాములుగా తీర్చిదిద్దేందుకు అవకాశముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం హరిప్రసాద్, రజినీకాంత్, సంతోష్, గంగయ్య, రామచంద్రం పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పంపండి

ముథోల్: పోషకులు తమ పిల్లలను విధిగా క్రమం తప్పకుండా కళాశాలకు పంపాలని ముథోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కనక మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోషకుల సమావేశంలో మాట్లాడారు. తమ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలంతో పాటు విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రోత్సహించే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాలనుసారం కళాశాలలో పోషకుల సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు సలహా, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మ, స్వరూప, శ్రీనివాస్, గోపాల్, గంగాధర్, అబ్దుల్ రహిమాన్, ప్రశాంత్, గణేష్, పవన్, సురేష్, అనిల్, పోషకులు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోషకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులు, ఉపకార వేతనాలు వివరించారు. విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చి దిద్దేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల ఆశయ సాధనతో పాటు కళాశాలకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పోషకులు తదితరులు పాల్గొన్నారు.



పోషకుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్



ఆదిలాబాద్ టైలర్స్ కాలనీలో గోరింటాకు అలంకరించుకున్న మహిళలు



ఆదిలాబాద్‌లో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



అమ్మవారికి ప్రత్యేక హారతులు ఇస్తున్న మహిళలు

జై దుర్గా భవాని



సిరికొండలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు



దుర్గామాతకు మహిళల సామూహిక కుంకుమార్చన పూజలు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో అత్యంత భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి. ఊరు వాడా అమ్మవారిని ప్రతిష్ఠించిన భక్తులు... వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపడుతూ భక్తి భావాన్ని చాటుతున్నారు. అదేవిధంగా దుర్గామాత, శారదా దేవి మండపాల వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలతో ఎక్కడ చూసిన సందడి వాతావరణం కనిపిస్తోంది. అందులో భాగంగానే పట్టణంలోని బొజ్జవార్ ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద శుక్రవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో జరిపారు. లలిత పంచమిని పురస్కరించుకొని శ్రీదుర్గాపూజ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చనకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శుక్రవారం, లలిత పంచమి రెండూ కలిసి రావటంతో ఎంతో విశేషంగా భావించారు. తమ సౌభాగ్యం కలకాలం ఉండాలని కోరుకుంటూ మహిళలు కుంకుమార్చన జరిపారు. పంచలోహ దుర్గాదేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు మేఘరాజ్ శర్మ, బ్రహ్మచైతన్య, అరుణ్ శర్మ, డీపీఎస్ ప్రధానార్చకులు విద్యాసాగర్ వేదమంత్రోచ్చారణ మధ్య క్రతువు కొనసాగింది. వందల సంఖ్యలో కుంకుమార్చనకు విచ్చేసిన మహిళలకు పూజకు అవసరమైన సామగ్రిని ఉచితంగా అందించారు. కార్యక్రమంలో దుర్గాపూజ సమితి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రఘు జోషి, దేష్పాండె పంకజ్, కోషాధికారి జవ్వాజి కృష్ణ, సీనియర్ సభ్యులు భానుకిరణ్, శివానంద్, గణేష్ జోషి, బీ.విలాస్, రమాకాంత్, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అటు టేలర్స్ కాలనీ లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి మండపం వద్ద మెహిందీ కార్యక్రమాన్ని మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. చేతులకు గోరింటాకు అలంకరించుకున్నారు. కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మండపం వద్ద కోలాహల వాతావరణం నెలకొంది. అటు మహాలక్ష్మి వాడలోని మహాలక్ష్మి ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. శుక్రవారం చేపట్టిన సాముహిక కుంకుమార్చన కార్యక్రమానికి కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితుల సూచనల మేరకు ప్రత్యేక పూజలు జరిపి తమ కుటుంబాలను చల్లంగా చూడమని అమ్మవారిని వేడుకున్నారు. మరోవైపు టీచర్స్ కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన

సిరికొండ: మండల కేంద్రంలోని బోయవాడ, హనుమాన్ గల్లీల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని స్థానిక రాధాకృష్ణ ఆలయ ప్రాంగణంలో నవయువ దుర్గా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మహిళలు శుక్రవారం సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమానికి నిర్వహించారు.



బోథ్‌లోని భరతనాట్యం చేస్తున్న చిన్నారులు

అలరించిన భరతనాట్యం

బోథ్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలోని దుర్గా మండపం వద్ద శుక్రవారం చిన్నారులు భరతనాట్యం చేసి అలరించారు. దుర్గా మండపం వారు ప్రతి రోజు భక్తులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాలు చేపడుతూ ఉన్నారు.

దుర్గమ్మకు బోనాలు

తలమడుగు: దసరా నవరాత్రులను పురస్కరించుకొని తలమడుగు మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద తలమడుగు గ్రామానికి చెందిన మహిళలందరూ అమ్మవారికి బోనాలను సమర్పించారు.

బోథ్: మండలంలోని కౌటా (బి) గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవ భాగంగా భవాని యూత్ మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు.



కంది శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

సమస్యల పరిష్కారానికి కృషి

ఆదిలాబాద్ అర్బన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని న్యూహౌసింగ్ బోర్డు కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అభయ్ మండల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రుల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

బోనమెత్తిన శాస్త్రీనగర్

- దుర్గమ్మకు 108 బోనాల సమర్పణ
- బోనంతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే సతీమణి

నిర్మల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శాస్త్రినగర్ కాలనీలో దుర్గామాతకు భక్తులు ఘనంగా బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటి నుంచి మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసన పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి సతీమణి ఏలేటి కవితా రెడ్డి సైతం నెత్తిన బోనంతో తరలివచ్చి అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. అనంతరం దుర్గమ్మ మండపం ప్రాంగణంలో మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులందరితో కలిసి అమ్మవారికి బోనం సమర్పించడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం మరువలేని అనుభూతిని కల్పించాయన్నారు.



శాస్త్రినగర్‌లో 108 బోనాలతో పూజలు

లాఠీ పాయె.. ట్యాబ్ వచ్చే

● కాలనుగుణంగా మారుతున్న ఆధునిక సాంకేతికత



ఇచ్చోడ, సెప్టెంబరు, 26 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ అంటే గుర్తుకు వచ్చేది లాఠీ విజిల్.. కాఠిన్యానికి మరో పేరుగా మారిన లాఠీని వారి చేతుల్లో చూడగానే భయం వేసేది. కాలం మారింది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకున్న పోలీసు శాఖ వాక్‌టాకీలను, ట్యాబ్‌లను చేతపట్టుకుంటున్నారు. ఏక్కడైన ప్రమాదం సంభవించిన, ధర్నా, ఘర్షణలాంటి ఏ ఘటన జరిగినా అక్కడి పరిస్థితులను చిత్రీకరిస్తూ కనిపిస్తున్నారు. గతంలో ఉన్న ట్యాబ్‌ల సామర్థ్యం తక్కువ ఉండడంతో వాటి స్థానంలో కొద్ది నెలల క్రితం నూతన ట్యాబ్‌లు అందుబాటులోకి తీసుకువచ్చారు.


చండిక విగ్రహం


చాముండిక విగ్రహం

అరుదైన 18వ శతాబ్దపు చండిక, చాముండి విగ్రహాల గుర్తింపు

దిలావర్‌పూర్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని సాంగ్వి గ్రామంలో గోదావరి నదికి సమీపంలో చండిక, చాముండి విగ్రహాలను గుర్తించినట్లు చరిత్ర పరిశోధకుడు డాక్టర్ తుమ్మల దేవరావు శుక్రవారం తెలిపారు. మట్టిలో కూరుకుపోయిన ఆ విగ్రహాలను బయటికి తీసి శుభ్రపరిచనట్లు తెలిపారు. 18వ శతాబ్దానికి చెందిన ఈ విగ్రహాలు చాలా అరుదైనవని అన్నారు. ప్రతిమ లక్షణాలను వివరిస్తూ చండిక పార్వతి రౌద్రరూపంగా ఆదిపరాశక్తిగా వర్ణింపబడుతుందని, చండా అంటే చేయించగల అని అర్థం వస్తుందని అన్నారు. శ్వేతాశ్వతరోపనిషత్‌లో చండికను ఆదిపరాశక్తిగా వర్ణిస్తారని, మహిషాసురమర్దన చేయడం వల్ల దుర్గాదేవి రూపంగా చండికను భావిస్తారని తెలిపారు. మెడలో పుర్రెలతో కూడుకున్న హారం కుడి చేతిలో ఆయుధం ఎడమ చేతిలో బిందు లేదా మోదకం, కర్ణాభరణాలు ఉంటాయని అన్నారు. ఉగ్రరూపంలో ఉన్న చండిక దుష్ట సంహరణ చేయడమే గాక భక్తులకు అభయమిస్తుందని తెలిపారు. మరో ప్రతిమ చాముడి అని, చాముండా చాముండి చాముండేశ్వరిగా వివిధ పేర్లతో పిలిచే చాముండి పార్వతి దేవి ఉగ్రరూపం అని తెలిపారు. ఈ రెండు విగ్రమాలు 18వ శతాబ్దపు కాలంలో చాముండేశ్వరి చండిక ఆరాధనలు జరిగినట్లు తెలుపుతున్నాయని అన్నారు. కర్ణాటక ప్రాంతంలో మధ్య భారతంలో చాముండి చండిక దేవతలను విరివిగా ఆరాధిస్తారని తెలిపారు. క్షేత్ర పర్యటనలో తుమ్మల దేవరావుతో పాటు అబ్బడి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో జారీ అవుతున్న సర్టిఫికెట్లు వివాదాస్పదమవుతున్నాయి. ఖానాపూర్ మండలం గోసంపల్లెలో చోటుచే సుకున్న ఓ ఘటన ఖానాపూర్ రెవెన్యూ అధికారుల తీరుపై ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోంది. తమకు తెలియకుండానే కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని జారీచేసి తన తండ్రి పేరిట ఉన్న ఆస్తిని తాను కోల్పోయేలా తహసీల్దార్, ఆర్ఐ వ్యవహరించారని బాధితురాలు చేసిన ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి. తనకు న్యాయం చేయాలంటూ జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కుస్తాపూర్ గ్రామానికి చెందిన గంగుల వరలక్ష్మి ఖానాపూర్ తహసీల్దార్ ఎదుట తన కుటుంబ సభ్యులతో కలిసి చేసిన ఆందోళకు దిగింది.


ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబం (ఫైల్)

పైపైనే పరిశీలన

- ధ్రువీకరణ పత్రాల జారీలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం
- విచారణ లేకుండానే సర్టిఫికెట్ల జారీ
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఖానాపూర్‌లో వివాదాస్పదమవుతున్న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన
- బయటపడుతున్న లోపాలు

ఖానాపూర్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): గోసంపల్లె గ్రామానికి చెందిన పెండెం జనార్ధన్ గతంలో మరణించగా జూన్ 6న ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయం నుంచి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం పొందేందుకు ఆయన కుమారుడు దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తులో చనిపోయిన తన తల్లితోపాటు ముగ్గురు సోదరులు, ఇద్దరు అక్కచెల్లెళ్ల పేర్లతో మొత్తం ఆరుగురు పేరిట కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయాలని కోరాడు. ఆర్ఐ సత్యనారాయణ విచారణ అనంతరం తహసీల్దార్ సుజాత ఆరుగురి పేరిట కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా 222 సర్వే నెంబర్‌లోని 1.08 ఎకరాల భూమిని ముగ్గురు సోదరులు 16 గుంటలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీంతో విషయం తెలుసుకున్న జనార్ధన్ మరో కూతురు గంగుల వరలక్ష్మి తనకు అన్యాయం జరిగిందంటూ ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగింది. అవాక్కైన తహసీల్దార్ దరఖాస్తుదారుడు తప్పుదోవ పట్టించాడని, తమ చేతిలో ఏమీలేదని, ఏదైనా ఉంటే సెటిల్ చేసుకోవాలని బాధితులకు చెప్పడం కొసమెరుపు.

పరిశీలనా లోపమా.. ?

తరచూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం పరిశీలన లోపమా.. ఆమ్యామ్యాల ప్రభావమా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. తాజాగా ఖానాపూర్ మండంలో జారీచేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ వివాదానికి కారణమైతే గతంలో సైతం కడెం రెవెన్యూ అధికారులు జారీచేసిన ఓ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌తో ఖానాపూర్ మండలం తర్లపాడ్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం తమ భూమిని కోల్పోయి ఇప్పటికీ అధికారులు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నట్లు చెబుతున్నారు. దరఖాస్తుదారుడు చేసిన దరఖాస్తు వాస్తవం ఎంత అని పరిశీలించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తుండడంతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సామాన్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. విచారణ క్షేత్రస్థాయిలో చేయకుండా కార్యాలయంలో కూర్చొని ఫోన్లపై వివరాలు తెలుసుకొని ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తుండడంతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నట్లు చెబుతున్నారు. కొంతమంది ఎటువంటి విచారణ లేకుండానే దరఖాస్తుదారుడు ఇచ్చే ప్రతిఫలానికి ఆశపడి దరఖాస్తుదారుడు తెచ్చిన సాక్షిలతోనే విచారణ పూర్తిచేసి ధ్రువీ కరణపత్రాలను మంజూరు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ధ్రువీకరణ పత్రాలు మంజూరైన వెంటనే సంబంధిత మరణించిన వ్యక్తి తాలూకు భూములను, ఆస్తులను రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ల సమయంలో విషయం తెలుసుకోకపోతే కుటుంబ సభ్యులు అధికారుల చుట్టూ కోర్టుల చుట్టూ తిరిగి వారి ప్రయత్నాలను ఏళ్ల తరబడి కొనసాగించి నష్ట పోవాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నా పేరు లేకుండానే సర్టిఫికెట్ జారీ చేశారు



• గంగుల వరలక్ష్మి, బాధితురాలు

నా తండ్రి జనార్ధన్ మరణాంతరం జారీ అయిన ఫ్యామిలీమెంబర్ సర్టిఫికెట్‌లో నా పేరు లేదు. అధికారులు కనీస విచారణ చేయకుండానే సర్టిఫికెట్‌ను ఎలా జారీ చేస్తారు. అధికారుల తప్పిదానికి నేను రూ.20లక్షల వరకు ఆస్తి నష్టపోయా. నాకు న్యాయం చేయాల్సిందే.

దరఖాస్తుదారుడు తప్పుదోవ పట్టించాడు



• తహసీల్దార్ సుజాత

పెండెం జనార్ధన్ పేరిట జారీ అయిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లో దరఖాస్తుదారుడు శ్రావణ్ కుమార్ మమ్మల్ని తప్పుదోవ పట్టించారు. గంగుల వరలక్ష్మి పేరు దరఖాస్తులో నమోదు చేయలేదు. అఫీడవిట్‌లోనూ నమోదు చేయలేదు. ఆర్ఐ విచారణ చేసిన తర్వాతే సర్టిఫికెట్‌ను జారీ చేశాను. ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదించాం.


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

భక్తులతో కిక్కిరిసిన బాసర

- ఉత్సవాలకు పెరిగిన భక్తుల తాకిడి
- నాలుగో స్కంద రూపంలో అమ్మవారి దర్శనం

బాసర, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు శుక్రవారం అమ్మవారు భక్తులకు శ్రీ స్కందమాత రూపంలో దివ్య దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం రోజున భక్తుల తాకిడి గణనీయంగా పెరిగింది. తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి వేలాదిగా భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలివచ్చారు. ముఖ్యంగా మహారాష్ట్ర నుంచి వందల సంఖ్యలో భక్తులు పాదయాత్ర ద్వారా ఆలయానికి చేరుకున్నారు. పవిత్ర గోదావరి నది తీరం భక్తులతో సందడిగా మారింది. భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి నది ఒడ్డున ఉన్న శివాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో సరస్వతీ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల కారణంగా బాసర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతోంది.


క్యూలైన్‌లో వేచి చూస్తున్న భక్తులు

కుభీర్‌లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం


కొనుగోలు ప్రారంభిస్తున్న దృశ్యం

కుబీర్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నాగేష్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో శుక్రవారం పత్తి కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యజమాని రెడిశెట్టి సంతోష్ కాంటాలకు పూజలు చేశారు. మొదటి రైతుకు శాలువా పూలమాలతో సత్కరించి పత్తి కొనుగోలు చేశారు. క్వింటాకు రూ.7251 అందించారు. ఈ సందర్భంగా యజమాని మాట్లాడుతూ రైతులు పండించిన నాణ్యమైన పత్తి దిగుబడులు అందించి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్యాట లక్ష్మణ్, విజయ్‌కుమార్ ఏఎంసీ చైర్మన్ కళ్యాణ్, ఏఎంసీ పాలక వర్గ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.


పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణంలోని గాజులపేట్ కాలనీలో రూ.20లక్షలతో చిలకల చిన్నమ్మ ఆలయ నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా, పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, బాపురెడ్డి, మేడిసెమ్మె రాజు, పప్పిసేట్ మాజీ ఎంపీటీసీ, నవీన్, పీఏసీఎస్ డైరెక్టర్ చిన్నారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మార నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొరిటికల్ గ్రామంలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వర ఆలయాన్ని బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. పిడుగుపాటుతో జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. ఆయనవెంట బాపురెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మార నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి చిన్న లింగారెడ్డి, మాజీ ఎంపీపీ చక్రపాణి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలేటి చిత్రపటానికి క్షీరాభిషేకం

నిర్మల్‌టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణం 14వ వార్డు సోఫీనగర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పొన్నం రాహుల్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు పొన్నం నారాయణ గౌడ్, సింగం, సంతు, రవి, శ్రీకాంత్, రానా, తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలు

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ పది, ఇంటర్మీడియట్ పరీక్షలు, తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఈడీ పరీక్షలు జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. పదవ తరగతి పరీక్షకు 78 మందికి 59మంది హాజరు కాగా, ఇంటర్ పరీక్షకు 48 మందికి 48 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మూడారపు పరమేశ్వర్ తనిఖీలు చేశారు.

నల్దుర్తిలో ఘనంగా కుంకుమార్చన

మామడ, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్దుర్తి గ్రామంలో శుక్రవారం రోజున పవనసుత యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

ముథోల్: మండలకేంద్రంలోని గ్రామ దేవత ముక్తా దేవి సన్నిధిలో అలాగే ఓం శ్రీ మహా శక్తి దుర్గామాత మండపం వద్ద అలాగే మండలంలోని చించాల గ్రామాల్లో శుక్రవారం ప్రణీత్ శాస్త్రి, విశాల్ పూజారి, శివ చరణ్, వేణు ఆధ్వర్యంలో కుంకుమార్చన నిర్వహించారు.

కడెం: మండల కేంద్రంలోని సీతారామాలయంలో వేద పండితులు మిరాజ్ మిశ్రా సమక్షంలో రామాలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో వచ్చి కుంకుమార్చన పూజలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలోని కొత్తగూడెంలో శివనాట్యయూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళలు ఘనంగా కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లాలో 47 మద్యం దుకాణాలు
- గౌడ కులస్తులకు మూడు, ఎస్సీలకు ఐదు, ఎస్టీలకు ఒకటి చొప్పున రిజర్వేషన్లు
- అక్టోబరు 18 వరకు దరఖాస్తుల స్వీకరణ
- అక్టోబరు 23న కలెక్టర్ సమక్షంలో లక్కీడ్రా


మద్యం టెండర్లకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ అధికారులు

నిర్మల్ సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 47 మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ జిల్లా ఎక్సైజ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా నోటిఫికేషన్ విడుదలైన శుక్రవారం నుంచే దరఖాస్తులను స్వీకరించినున్నట్లు ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ అక్టోబరు 18 వరకు కొనసాగుతుందన్నారు. అక్టోబరు 23వ తేదీన మద్యం దుకాణాల దరఖాస్తుదారుల నుంచి కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. జిల్లాలోని 47మద్యం దుకాణాలలో గౌడకులస్తులకు మూడు, ఎస్సీలకు 5, ఎస్టీలకు ఒకటి చొప్పున మద్యం దుకాణాలను రిజర్వ్ చేసినట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్ కల్పించబడిన మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే వారు వారి కుల ధ్రువీకరణ పత్రంతోపాటు రూ.3లక్షల డీడీ లేదా చలాన్ జత చేయాలన్నారు. ఓపెన్ కేటగిరీలో మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఒక్కో దరఖాస్తు వెంట రూ.3లక్షల డీడీ లేదా చలాన్ అందజేయాలని పేర్కొన్నారు. 'జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నిర్మ ల్' పేరిట డీడీలు తేవాలని తెలిపారు. ఒక్కొక్కరు ఎన్ని షా పులకైనా దరఖాస్తు చేసుకునేలా వెసులుబాటు కల్పించారు. మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకునేవారు రిజిస్టర్ పోస్టు, మెయిల్ ద్వారా కాకుండా నేరుగా నిర్మల్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో గాని ఎక్సైజ్ కమిషనర్ హైదరాబాద్ కార్యాలయంలో గాని అందజేయాలన్నారు. దరఖాస్తులు అందజేసిన వారికి వెంటనే దరఖాస్తు రసీదుతోపాటు అక్టోబరు 23న నిర్వహించనున్న డ్రాలో పాల్గొనేందుకు ఎంట్రీ పాస్‌ను అందజేస్తామని తెలిపారు.

'స్థానిక' ఎన్నికలను పకడ్బందీగా చేపట్టాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులు నిర్వహించబోయే అధికారులకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ అధికారి తమ విధులకు సంబంధించి పూర్తి వివరాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం ఆయా అధికారులకు కేటాయించిన విధులను నిర్వర్తించి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎటువంటి సందేహాలు ఉన్న ఉన్నత అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గోవింద్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు బోనాలు


విట్టాపూర్ గ్రామంలో నెత్తిన బోనాలతో మహిళలు

కుంటాల, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విట్టాపూర్ గ్రామంలో శుక్రవారం దుర్గామాతకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనాలతో గ్రామం ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా గోరింటాకు, గాజుల పండుగ

ముథోల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెంకటాపూర్, చించాల, న్యూ విఠ్ఠ గ్రామాల్లో శుక్రవారం మహిళలు, యువకులు ఉత్సాహంగా చేతులకు గోరింటాకు పెట్టుకొని గాజుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. కొందరు మహిళలు దుర్గామాత మండపాల వద్ద మరికొందకరు పార్కులు, తోటలు, దేవాలయ ఆవరణలో చేసుకున్నారు. గ్రామాల్లో ఈ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతోంది.

గుంతలు పూడ్చిన గ్రామస్థులు

కుంటాల, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబుగాం గ్రామానికి చెందిన గ్రామస్థులు, యువకులు శుక్రవారం రోడ్డుపై గుంతలను పూడ్చారు. గతంలో కలెక్టర్ గ్రామానికి వచ్చినా రోడ్డుకు మరమ్మతులు కాకపోవడంతో నిరాశకు గురైన యువకులు స్వచ్ఛందంగా గుంతలు పూడ్చారు.

పోచమ్మ రాక కోసం గంగమ్మ ఎదురుచూపు

- నేడు, రేపు గంగనీళ్ల జాతర
- ఏర్పాట్లు పూర్తి


అడెల్లి పోచమ్మ తల్లి ఆభరణాలను శుద్ధి చేసే గోదావరి తీరం

దిలావర్‌పూర్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాంగ్వి, దిలావర్‌పూర్‌లలో అడెల్లి పోచమ్మ గంగనీళ్ల మహా జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహాపోచమ్మ తల్లి సన్నిధి అడెల్లి నుంచి శనివారం అమ్మవారి ఆభరణాల మూటతో వేలాది మంది భక్తులు పాదయాత్రగా మండలంలోని మాడెగాం, దిలావర్‌పూర్, బన్సపల్లి, కంజర్, మల్లాపూర్ గ్రామీల మీదుగా సాంగ్వి గ్రామానికి చేరుకుంటారు. సాంగ్వి గ్రామంలోని గంగ పోచమ్మ ఆలయంలో అమ్మవారి ఆభరణాల మూటను భద్రపరుస్తారు. వేలాది మంది భక్తులు శనివారం రాత్రికి సాంగ్వి గ్రామానికి చేరుకుంటారు. ఆదివారం తెల్లవారు జామున అమ్మవారి ఆభరణాల మూటను గంగమ్మ (గోదావరి నదీమ తల్లి) చెంతకు తీసుకెళ్తారు. గోదావరి పవిత్ర జలాలతో పోచమ్మ తల్లి ఆభరణాలను శుద్ధి చేస్తారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం తిరిగి గ్రామంలోని గంగ పోచమ్మ ఆలయానికి తీసుకువచ్చి మరో మారు పూజలు చేస్తారు. సాంగ్వి విచ్చిన భక్తులకు 2గంటల పాటు దర్శించుకునేందుకు అనుమతిస్తారు. తిరిగి అమ్మవారి ఆభరణాల మూటతో వేలాదిమంది భక్తులు, అమ్మవారి పూనకంతో శివసత్తులు వెంటరాగా తిరిగి మల్లాపూర్, కంజర్, బన్సపల్లి, దిలావర్‌పూర్, మాడెగాం గ్రామాల మీదుగా అమ్మవారి సన్నిధి అడెల్లి చేరుస్తారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జాతర ప్రశాంతంగా జరిగేందుకు వివిధ వర్గాలతో ఎస్సై రవీందర్ పీస్ మీటింగ్ ఏర్పాటు చేశారు.


శ్రీహరి రావును సన్మానిస్తున్న దృశ్యం

దుర్గామాతను దర్శించుకున్న డీసీసీ అధ్యక్షుడు

నిర్మల్‌టౌన్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణ శివారులో గల నందిగుండం దుర్గామాత ఆలయాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కే. శ్రీహరి రావు దర్శించుకున్నారు. ఆలయంలో కొలువుదీరిన అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న శ్రీహరిరావుతోపాటు నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, తదితరులకు ఆలయ నిర్వాహకులు కొండాజి వెంకటాచారి, లక్కడి జగన్మోహన్‌రెడ్డి, పూదరి నరహరి, తదితరులు ఘన స్వాగతం పలికా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఇక్కడ ఆలయంలో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఆయనవెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు అడపా శ్రీకాంత్, అరవింద్, తదితరులు ఉన్నారు.

ఆలయానికి నిధుల మంజూరికి కృషి

మామడ: పిడుగుపాటుతో పాక్షికంగా దెబ్బతిన్న ఆలయానికి నిధులు మంజూరీకి కృషి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, వైస్ఎంపీపీ లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరికి కృషి: శ్రీహరిరావు

లక్ష్మణచాంద, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): ధర్మారం-సోన్ గ్రామాలమధ్య బ్రిడ్జినిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడిశ్రీహరిరావు శుక్రవారం హామీ ఇచ్చారు. గతంలో కురిసిన భారీవర్షాలకు ఈ రెండు గ్రామాల మధ్య తాత్కాలికంగా వేసిన సిమెంట్ పైపుల వంతెన కొట్టుకుపోయింది. దాదాపు గతనెల రోజులుగా ఈ రెండు గ్రామాల మధ్యే కాకుండా నిజామాబాద్, హైదరాబాద్ వెళ్లేవారికి కూడా రాకపోకలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై 'ఆంధ్రజ్యోతి' సెప్టెంబరు 15న కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన ఆయనపై హామీని ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అబ్బడి ప్రతాప్ రెడ్డి, బండి లింగన్న, కోండ్ర నరేష్ రెడ్డి, గురాల లింగారెడ్డి ఉన్నారు.